అంశం. ఫైల్ నెం.ఇ1/1718/1997

విషయము:- పురపాలక సంఘం, కోరుట్ల-నీటిసరఫరా నెలవారి పన్నుల మరియు విరాళములను హెచ్చించుట-గురించి.

సూచిక :-
1. జి.వొ.యం.యస్. నెం. 158, యం.ఎ., తేది:20-06-1997 .
2. శ్రీయుత ఇంజనీరింగ్ ఇన్-చీఫ్ పి.హెచ్. హైద్రాబాద్ గారి సర్క్యులర్ నెం. 1900/ఇఇ/డి అండ్ డి/టాక్సి/విఓఎల్-11/97, తేది:09-07-1997.
3. కౌన్సిల్ తీర్మాణము నెం. 29, తేది:29-09-2000.
4. జి.వొ.యం.యస్. నెం. 303, యం.ఎ., తేది:03-08-2004.
5. The C&DMA, A.P.Hyd Circular Roc.No.21646/2009/F1, dt:15-02-2011

× × × ×

పురపాలక సంఘం, కోరుట్ల మూడవ శ్రేణి నుండి 2వ శ్రేణి మున్సిపాలిటిగా జి.వొ.యం.యస్. నెం. 171, యం.ఎ.& యు.డి. (Elec-I) Dept., తేది:16-04-2010 ద్వారా అప్‌గ్రేడ్ చేయబడినది. కోరుట్ల మున్సిపాలిటీ యందు 2010-11 ఆర్థిక సం॥ యొక్క మంచినీటి సరఫరా ద్వారా డొనేషన్లు మరియు నీటి పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం రూ॥ 35.23 లక్షలు కాగా, నిర్వహణ వ్యయం రూ॥ 52.47 లక్షలు ఉన్నందున, ఆదాయం లోటు రూ॥ 17.24 లక్షలు అవుచున్నది. కావున మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు ఖర్చులు విపరీతముగా పెరుగుతున్న దృష్ట్యా మంచినీటి కుళాయి కనెక్షన్ల డొనేషన్లు, నెల వారి పన్నులను హెచ్చించవలసియున్నది.

పురపాలక సంఘం నందు ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా నెలవారి పన్నుల విధానము మరియు కుళాయి కనెక్షన్ విరాళములను హెచ్చించుటకు ప్రభుత్వం తమ జి.వొ.యం.యస్. నెం. 158, యం.ఎ., తేది:20-06-1997 ద్వారా అన్ని పురపాలక సంఘములలో ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లకు 50% హెచ్చించవలసినదిగా ఆదేశించియున్నారు. అలాగే కోరుట్ల పురపాలక సంఘం నందు కౌన్సిల్ తీర్మాణం క్రమము ప్రస్తుతం అమలులో ఉన్నవి.

సూచిక 5లో పురపాలక సంఘంలో పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను దృష్టియందుంచుకొని ఆర్థిక వనరులను పెంపొందించుకొవలసిందిగా ఆదేశించియున్నారు. యిట్టి ఆదేశాల ప్రకారము ప్రస్తుతము నిర్వహణ ఖర్చులను పురపాలక సంఘం భరించే స్థితిలో లేదు. కాని తప్పదు.

కావున పై పరిస్థితులను మరియు ప్రభుత్వ ఉత్తర్వులను దృష్టియందుంచుకొని పట్టణ ప్రజలకు ఒకేసారి ఈ దిగువ తెలిపిన ప్రకారము నీటి కుళాయి చార్జీలు మరియు వివిధ కేటగిరిలలో విరాళాలు ఈ క్రింద తెలిపిన ప్రకారము పెంచుటకు కౌన్సిలు సమీక్షించి హెచ్చింపు చేయుటకు తగు నిర్ణయము గైకొనుటకు కౌన్సిల్ ఆమోదమునకై ప్రవేశపరచనైనది.

| క్ర. స. | పురపాలక సంఘం, కోరుట్లలో ప్రస్తుతము అమలులో ఉన్న విరాళాలు & చార్జీల రేట్లు | ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 303 MA&UD తేది:03-08-2004 ప్రకారము అమలు చేయాల్సిన రేట్లు | ప్రస్తుత పరిస్థితులను దృష్టి యందుంచుకొని ప్రతిపాదించిన రేట్లు తేది:01-10-2011 నుండి |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | రూ॥ 3000/- జనరల్ | రూ॥ 6,000/- జనరల్ | రూ॥ 5,000/- |
| 2. | రూ॥ 5250/- Own Your Tap | రూ॥ 10,500/- Own Your Tap | రూ॥ 8,000/- |
| 3. | రూ॥ 6000/- Industrial / Commercial | -- | రూ॥ 9,000/- |
| 4. | రూ॥ 45/- కుళాయి నెలవారి చార్జీలు | రూ॥ 100/- | రూ॥ 70/- |

కాలమ్ నెం.(3)లో తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము వివిధ కేటగిరిలకు సంబంధించిన కుళాయి డొనేషన్‌ల వసూలు మరియు నెలవారి చార్జీలను పూర్తి స్థాయిలో హడ్కోలోన్ ద్వారా చేపట్టబడుచున్న శాశ్వత మంచినీటి పథకము స్కీము పూర్తి అయిన తదుపరి అమలు చేయుటకు వీలగును. అదే విధముగా ఒకే సారి పెద్ద మొత్తములో పెంపుదల ఉన్నచో ప్రజల నుండి వ్యతిరేకత వచ్చే అవకాశం కూడా కలదు.

**తీర్మాణం నెం.150, తేది:14-07-2011.**

---

**ఆమోదించనైనది.**

సం/-
ప్రత్యేకాధికారి
**పురపాలక సంఘం, కోరుట్ల.**

// నిజప్రతి //

**కమిషనర్**
**పురపాలక సంఘం, కోరుట్ల.**